జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :300 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 06 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి

పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# ఏపీ రాజధానికి మలివిడతలో 34,964 ఎకరాల భూసమీకరణ



అమరావతి: నిర్మాణానికి మలివిడతలో 13 గ్రామాల పరిధిలో 34,964 ఎకరాల భూసమీకరణకు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శనివారం జరిగిన సీఆర్‌డీఏ 50వ సమావేశంలో ఆమోదం తెలిపారు. దీనిలో పట్టాభూమి 26,369.5 ఎకరాలు, ప్రభుత్వభూమి 5,207.42 ఎకరాలు ఉంది. మిగతావి ఎసైన్డ్, ఇతర కేటగిరీల భూములు. ఈ భూముల సమీకరణకు 16 ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నారు. 16 మంది డిప్యూటీ కలెక్టర్లు, 16 మంది తహసీల్దార్లు సహా పలువురు అధికారుల్ని నియమిస్తారు. 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడానగరం, 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రభుత్వం ఈ భూముల్ని సమీకరించనుంది. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించగా, భూములిచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారు, రాజధాని అమరావతిలో 33 వేల ఎకరాల సమీకరణకు అమలుచేసిన ప్యాకేజీనే మలివిడత భూసమీకరణకూ వర్తింపజేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది. రాజధానిలో 58 ఎకరాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు

రాజధాని అమరావతిలోని మూడు ప్రాంతాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టబోతున్నారు. ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లో మందడం, రాయపూడి, పిచ్చుకలపాలెం సమీపంలో దాదాపు 58 ఎకరాల్లో ఈ హై డెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపడతారు. వీటికి టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారు. పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అథారిటీ నిర్ణయాల్ని మంత్రి నారాయణ విలేకర్లకు వివరించారు. .అమరావతిలో ఇప్పటివరకు భూములు కేటాయించిన నాలుగు ఫైవ్‌స్టార్ హోటళ్లకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి భూములు కేటాయిస్తారు. 10వేల మందికిపైగా కూర్చునే సామర్థ్యంతో నిర్మించే సెంటర్‌కి 2.5 ఎకరాలు, 7,500 నుంచి 10వేల సామర్థ్యంతో చేపట్టే ప్రాజెక్టులకు 2 ఎకరాలు, 7,500 కంటే తక్కువ సామర్థ్యం గల ప్రాజెక్టులకు ఒక ఎకరం చొప్పున కేటాయిస్తారు. మందడంలో వివాంతా, హిల్టన్ హోటళ్లకు, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెంలోని నోవోటెల్‌కు ఇప్పటికే భూములు కేటాయించారు. వాటికి సమీపంలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తారు. అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి అవసరాలకు అమరావతి, పెదకూరపాడు, తుళ్లూరు మండలాల్లో 34,964 ఎకరాల భూములు సమీకరించేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. దానిలో మొదట 20,494 ఎకరాల సమీకరణకు నోటిఫికేషన్ జారీచేస్తారు.



## ‘నానీ.. వంశీ ఎక్కడ?’.. పరామర్శ సందర్భంలో ఆసక్తికర సంభాషణ

హనుమాన్ జంక్షన్: కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఎ.సీతారాంపురంలో నివాసం ఉంటున్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని శనివారం మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నానిలు పరామర్శించారు. సాధారణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొడాలి నాని, వల్లభనేని వంశీ బహిరంగంగా కలవడం ఇదే మొదటిసారి. వీరిద్దరి భేటీ తర్వాత పేర్ని నాని కూడా అక్కడకు వచ్చారు. వంశీ ఎదురుగా కనిపిస్తున్నా గమనించనట్లుగా పేర్ని నాని ముందుకువచ్చారు. వంశీ ఎక్కడ అంటూ అడిగి, వెంటనే గుర్తుపట్టలేకపోయా అని బదులిచ్చారు.



# రాజకీయ ప్రత్యామ్నాయశక్తి!

చెన్నై:వచ్చే శాసనసభ ఎన్నికల విషయమై తమిళగ వెత్రి కళగం (టీవీకే)అధ్యక్షుడు విజయ్ స్పష్టమైన సంకేతాలు పంపారు. తన నాయక త్వంలోనే కూటమి ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనన్న విషయాన్ని ప్రకటించారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యామ్నాయశక్తిగా నిరూ పించుకోవడానికి విజయ్ ప్రయత్నిస్తున్నారని, ఆ దిశగానే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు .డీఎంకే, అన్నాడీఎంకేలకు బలమైన పోటీ ఇవ్వాలంటే టీవీకేను బలోపేతం చేయా ల్సిన అవసరం ఉందని గుర్తించిన విజయ్ 2 కోట్ల మంది సభ్యత్వ నమోదు లక్ష్యంతో 2024 మార్చిలో యాప్ ద్వారా సభ్యత్వ నమోదును ప్రారంభిం చారు. దానిని మరింత విస్తరించేలా ఇంటికి కనీసం ఒకరిని టీవీకే సభ్యునిగా చేర్చాలనే లక్ష్యాన్ని పార్టీ శ్రేణులకు నిర్దేశించారు. ఎన్నికల్లోపు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలిసి తన పార్టీకి మద్దతు కూడగట్టేందుకు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగానే సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు. అలాగే రాష్ట్రంలో 10వేల గ్రామాల్లో

పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేసేలా ప్రత్యేక సభలను నిర్వహించాలని శ్రేణులకు నిర్దేశించారు.టీవీకేను కూటమిలోకి ఆహ్వానిం చడానికి అన్నాడీఎంకే-భాజపా తీవ్రంగా

ప్రయత్నించాయి. డీఎంకే, భాజపాతో ఎన్నటికీ పొత్తు ఉండదని కుండబద్దలు కొట్టడంతో అన్నాడీ ఎంకే-భాజపా కూటమి నేతల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.

అన్నాడీఎంకే గురించి విజయ్ ప్రస్తావించకున్నా ఆయన నాయకత్వంలోనే కూటమి ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనేనని ప్రత్యేక తీర్మానాలు చేయడం ద్వారా అన్నాడీఎంకేకూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న విజయ్‌ను ఎలాగైనా తమ కూటమిలోకి ఆహ్వానించి వచ్చే ఎన్నికల్లో అధికార పీఠాన్ని దక్కించుకోవాలనుకున్న ఈపీఎస్ కలలు కల్లలయ్యాయి.

## ఐదేళ్లలో మహిళలకు
### రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యం



హైదరాబాద్: అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారుఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. “ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి.

గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలి” అని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన: మంత్రి పొన్న మహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

యాదగరిగుట్ట: తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు



2వ పే.

గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు

బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు

మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ

## రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం



2వ పే.

ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన

త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

# సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త

హైదరాబాద్: చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను



నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల

విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం

కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## రాజాసింగ్‌ను వదిలించుకునేందకు సిద్ధం

**హైదరాబాద్:** పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు- అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

సిమ్లా:హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

హైదరాబాద్: భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు.

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు.

రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోదీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం..



భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో కురిసిన వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వాన నీరు చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని...

ఎంతోమంది ఊబిలో కూరుకు పోతు న్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

హైదరాబాద్: ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

హైదరాబాద్: ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన

రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.


## జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి జూలై5న రచయిత జయంతి

విజయవాడ: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల

కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి

ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞాన్‌పీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

## వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు



భోపాల్: దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
జాతీయం–అంతర్జాతీయం

## బద్వేల్ మండల జడ్పిటిసి సభ్యుడు ( వైకాపా ) చిన్న పోల్ రెడ్డి ఇల్లు సీజ్ సీజ్ చేసిన బద్వేల్ ముసల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మండలం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి సభ్యుడు వంకెల చిన్న పోల్ రెడ్డి ఇంటిని మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు పట్టణంలోని విద్యానగర్లో పోలిరెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం ఇంటిని నిర్మించుకున్నాడు దీనికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవు నాలుగు సెంట్లు స్థలంలో 2 అంతస్తుల భవనాన్ని నిర్మించాడు వంక పోరంబోకు స్థలాన్ని పోలిరెడ్డి ఆక్రమించి భవనం నిర్మించినట్లు తెలుగుదేశం నాయకుడు రవి చెబుతుండగా 2011లో 47 లక్షల రూపాయలకు డీకేటీ పట్ట స్థలాన్ని కొని భవన నిర్మాణం చేసినట్లు జడ్పిటిసి సభ్యుడు చిన్న పోలిరెడ్డి అతని సోదరి అంబవరం లక్ష్మీదేవి తెలిపారు మున్సిపాలిటీలో పన్ను కడుతున్నామని తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నట్టు వారు తెలిపారు ఇంట్లో ఉండగా తమను బయటికి పంపి అధికారులు ఎందుకు ఇలా చేశారు తమకు అర్థం కావడం లేదని లక్ష్మీదేవి తెలిపారు ఇంటి విషయంపై పలుమార్లు నోటీసులు ఇచ్చిన వారు నుంచి బదులు రాకపోవడంతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పోలీస్ భద్రతతో వెళ్లి సీజ్ చేశారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి

డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బద్వేలు నియోజకవర్గ అట్లూరు మండలం కమలకూరు గ్రామములో శనివారం ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ,మండల పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు గారు...బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది...

## ఘనంగా అర్జున తపస్సు ఉత్సవం

నిమ్మకాయల కోసం భక్తులు తోపులాట

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జులై 5**



శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా అర్జున తపస్సు వేడుక ఘనంగా జరిగింది. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అర్జున స్వామి ఉత్సవ మూర్తిని అలంకార మండపం నుంచి అర్జున తపస్సు మాను వద్దకు తెచ్చారు. పాశుపతాస్త్రం కోసం అర్జునుడు తపస్సు చేయడం, శివుడు కిరాతకుని వేషంలో ఆయనతో యుద్ధానికి దిగే ఘటన పౌరాణిక కళాకారుల నాటకం ఆకట్టుకుంది. అనంతరం అర్జున వేషదారి శివుని కీర్తిస్తూ తపస్సు మాను ఎక్కి భక్తులపై నిమ్మకాయలు విసిరారు. మహిళా భక్తులు గొడుగులు తిప్పి వాటిని దక్కించుకున్నారు. మొక్కుల కంకణాలు ధరించిన భక్తులు పోటీపడ్డారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి, ఈవో బాపిరెడ్డి, డిఎస్పీ నరసింహమూర్తి టు టౌన్ సీఐ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలి

సీపీఐ పార్టీ మండల అధ్యక్షుడు సుల్తాన్.



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపడం,అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించడం పట్ల సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే అని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా తామ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని,అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి తాను ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపడం సిగ్గుచేటన్నారు.గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని,ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని,కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సుల్తాన్ డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి గారు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సిపిఐ నాయకులు ఉమాపతి,అఖిల భారత యువజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు కే హనుమేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో

### జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు.
జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి.
క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.
ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.
ఆయిల్ ఫ్రైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు.
వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో ఆయిల్ ఫ్రైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6 ఏళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేసిన:

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**జమ్మికుంట ప్రతినిధి, ఉదయం న్యూస్**



అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్ ను నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నా.కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా.
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్వీణవంక, జమ్మికుంట గంగ్రపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభం.
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి.
గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, అట్లాగే జమ్మికుంట మండంలోని గంగ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. స్థానిక బీజేపీ నాయకుల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో ముఖ్యాంశాలు:
హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లన ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. మీకు తెలుసు.. మోదీ ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమే. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఏ దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయి.
నేను 5 ఏళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసింది. అయినా ప్రజల కోసం మోదీగారిని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చా. ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చింది. మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నా.

## ముగిసిన తి తిదే ధార్మిక కార్యక్రమాలు

కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని కందిమల్లాయపల్లె (పాతూరు) లో ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో ధార్మిక కార్యక్రమాలు ఐదో తేదీన ముగిశాయి. ఐదు రోజులపాటు జరిగిన ఈ ధార్మిక కార్యక్రమాలలో భగవద్గీత పైన ,శ్రీకృష్ణుడు చెప్పిన అనేక అంశాల మీద మొదలైన ధార్మిక ఉపన్యాసాలు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచారకర్త కాపాడు వెంకటసుబ్బారెడ్డి చేసిన ప్రసంగాలు ఆద్యాంతం ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా భక్తి పరవశం వైపు అనేకమంది ప్రజలను మార్చేలాగా తయారు చేశాయి. చివరి రోజైన శనివారం రోజున బ్రహ్మంగారిమఠంలోని పాతూరు, కొత్తూరు ,మిట్ట తదితర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఏ విధంగా శ్రీరామ భజనలు కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమాలు తిరుమల ,తిరుపతి, దేవస్థానములు ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు మా గ్రామమైన కందిమల్లాయపల్లెలోని మా సీతారామ దేవాలయం నందు నిర్వహించడం మా అదృష్టమని అలాగే ఇక్కడ నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచారకర్తలు సి .వి. సుబ్బారెడ్డి ,గోపి బాబులకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీరాములు ,వెంకటేశ్వర్లు రవికుమార్, రవితేజ ,లక్ష్మీ, గంగమ్మ మొదలగు సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి.

### స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

### అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలి.

### సిపిఐ ఆధ్వర్యంలో దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు రాస్తారోకో..

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూలై 5**




పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రధానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు లు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేవనకొండ మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని అవసరమైతే పగలగొట్టాలని సూచించారని తెలిపారు. అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ బారాలను ప్రజలపై మోపారు, గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలని, అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ రైతు సంఘము జిల్లా నాయకులు వై.కండప్ప,పట్టణ సహాయ కార్యదర్శి సి.కృష్ణ,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.రవి,ఎమ్. రామాంజనేయులు,
ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ సిపిఐ మండల నాయకులు వీరస్వామి రఫీ మహేష్ రషీద్ మద్దిలేటి హనుమప్ప వెంకటరాముడు ఆటో హమాలి యూనియన్ నాయకులు మురళి భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఆ సామాజికవర్గమే..ఇప్పుడు 'జగన్'కు అండా..దండా...!?

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాజకీయవ్యూహాలు ఇటీవల కాలంలో బెడిసికొడుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఆయన ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత చేస్తోన్న యాత్రలతో ఆయనకు పెద్దగా మైలేజ్ రాకపోగా..గతంలో ఆయనను సమర్థించిన వాళ్లూ ఇప్పుడు ఆయన చేస్తోన్న తప్పులను చూసి నిర్వేదాన్ని వ్యక్తం చేస్తున్నారు. తనను ప్రజలు ఓడించలేదని, ఇవిఎంలే ఓడించాయని తన మద్దతుదారులను నమ్మించే వ్యూహంలో భాగంగా తన పర్యటనలకు భారీగా జనాన్ని పోగేసుకుంటూ..వస్తోన్న ఆయనకు వరుసగా ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తల్లో వినుకొండ పట్టణంలో ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత కక్షలతో హతమార్చుకుంటే..వైకాపా కార్యకర్తను టిడిపి నేతలు చంపించారంటూ..ఆయన వినుకొండలో చేసిన పర్యటన వివాదాస్పదమైంది. చీరాలలో పోలీసులు రౌడీలకు కౌన్సిలింగ్ ఇస్తే..అది తప్పంటూ ఆయన చేసిన యాత్రపై కూడా ప్రజల్లో నిరసన వ్యక్తం అయింది. ఇక సత్తెనపల్లిలో జరిగిన సంఘటనలు చెప్పేనవసరమే లేదు. ఎప్పుడో ఏడాది క్రితం ఎన్నికల బెట్టింగ్‌లో వైకాపా కార్యకర్త ఆత్మహత్య చేసుకుంటే..అతని కుటుంబాన్ని పరామర్శిస్తానని భారీగా జనాన్ని పోగేసి..ఇద్దర వైకాపా కార్యకర్తల మరణానికి 'జగన్' కారణమయ్యాడని పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ అంశంలో 'జగన్' భారీగా ప్రజల నుంచి నిరసనను ఎదుర్కొంటున్నారు. తన పార్టీ కార్యకర్త తన కారు కింద పడితే..అతనిని హాస్పటల్‌కు తీసుకెళ్లకుండా..కారుచక్రాల నుంచి లాగేసి..రోడ్డు పక్కన పడేసిన వైనంపై రాష్ట్ర ప్రజలు బిత్తరపోయారు. ఇంత కాఠిన్యమా..? ఇతను ఒక నాయకుడా..? ఇతనికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా..? అంటూ మెజార్టీ ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డు ప్రమాదం ఎవరికైనా జరగవచ్చు. కానీ..స్పందించే విధానం ఇదా..? అంటూ..ప్రతి ఒక్కరూ ప్రతిస్పందిస్తున్నారు. అసలు ఇంత జనాన్ని పోగేసుకుని..ఇంత అర్జంట్‌గా అతను



నిరూపించుకునేది ఏమైనా ఉందా..? అనే ప్రశ్నలు కూడా పలువురి నుంచి వస్తున్నాయి. తనకు బలం తగ్గలేదని పోగేసిన జనంతో కాదుగా నిరూపించాల్సింది..? ఎన్నికల సమయంలో..ఓటింగ్ ద్వారానే కథా..? మరి ఇంత చిన్న లాజిక్ మరిచిపోయి..పదే పదే బలప్రదర్శనలతో..ప్రజలకు నష్టం చేయడం ఏమిటి..? అసలు ఇతని సభలకు వస్తున్న జనం ఎక్కడి వారనే సందేహాలు పలువురు రాజకీయ విశ్లేషకుల్లో నెలకొంటుంది. 'జగన్' సామాజికవర్గ నేతలు పెద్దగా ఇప్పుడు రోడ్డు ఎక్కడం లేదు. వాళ్లకు అర్థం అయింది..'జగన్' నైజం ఏమిటో..? దాంతో వాళ్లు పెద్దగా అతన్ని కలవడానికి ఉత్సాహం చూపించడం లేదు. అయితే..ఎస్సీ సామాజికవర్గంలో ఓ వర్గం మాత్రం 'జగన్'ను మళ్లీ అధికారంలోకి తేవడానికి విపరీతంగా ఆసక్తి చూపిస్తోంది.అతను తమ సామాజికవర్గమనే భావన వారిలో నెలకొంది. అంతేనా..తమ మతస్తుడు కనుక అతనిని అధికారంలోకి తీసుకురావలనే లక్ష్యం వారిలో బలంగా కనిపిస్తోంది. 'జగన్' స్వంత సామాజికవర్గానికి కూడా ఇంత ఇది లేదు. కేవలం ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఓ వర్గం ప్రజలే 'జగన్'నుమళ్లీ అధికారంలోకి తేవాలనే లక్ష్యంతో ఉన్నారు. అందుకే ఆ వర్గానికి చెందిన వారే 'జగన్' పర్యటనల్లో ఎక్కువగా కనిపిస్తున్నారు. తమ మతానికి చెందిన వాడే ముఖ్యమంత్రిగా ఉండాలనే భావన, 'జగన్' కుటుంబంతో తమ కుటుంబానికి చెందిన వారు వియ్యం అందుకున్నారనే భావనతోనే వాళ్లు 'జగన్'కు మద్దతు పలుకుతున్నారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. వీళ్లే ఇప్పుడు రపా..రపా నరుకుతాం...అడ్డం వస్తే తొక్కుకుంటూపోతాం..అన్నవస్తాడు..అంతు చూస్తాడు..రాజారెడ్డి రాజ్యాంగం తెస్తాం..అంటూ వీరంగాలు వేస్తోంది. కేవలం కులం, మతం ప్రాతిపదికనే వీళ్లు ఇలా రెచ్చిపోతున్నారు. వాస్తవానికి వాళ్లకూ తెలుసు 'జగన్' వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందదని, కానీ..తమ వాడనే భావనతో..ఏదో విధంగా మరోసారి ఆయననుముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ విషయంలో వీళ్లు మతాన్ని కులాన్ని రెచ్చగొట్టడానికి చేయాల్సిందంతా చేశారు. కానీ..వాళ్ల ప్లాన్ విఫలమైంది.మొత్తం మీద 'జగన్' తన కుటుంబ సభ్యులు, తన సామాజికవర్గానికి చెందిన వారు మద్దతు కోల్పోయినా..తన మతస్తుల మద్దతును మాత్రం భారీగానే కూడగట్టుకుంటున్నారు. ఇప్పుడు ఆయనకు వారే అండా దండా అందిస్తున్నారు. అయితే విచిత్రంగా ఈ వర్గం అండా దండా పొందుతున్న 'జగన్' ఆ వర్గానికిచెందిన వారికి పార్టీలో పెద్దగా ప్రోత్సాహం ఇవ్వడం లేదనే చర్చ జరుగుతోంది. ఆ వర్గానికి చెందిన నేతలను ఆయన వాడుకుంటున్నారని, వారికి పార్టీలో క్రియాశీలక పదవులు ఇవ్వడం లేదనే చర్చ ఆ పార్టీలోనే ఉంది. తమతో అన్ని పనులు చేయించుకుంటున్నారని, పార్టీపై పెత్తనం మాత్రం మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే అప్పగించారనే గుసగుసలు ఆయన స్వంత పార్టీలోనే ఉన్నాయి.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిరంకుసత్వం మారాలి

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్, జూలై 5
(ఉదయం న్యూస్)

గత రెండున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలో పాలకులు మారినా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, దినసరి, కంటింజెంట్, టైంస్కేల్, గౌరవ వేతన ఉద్యోగుల జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ కాలంలో అధికారంలో ఉన్న పార్టీలు మారినా పై ఉద్యోగుల ఎడల వీరి విధానాలు ఒకటే కావడం వలన వీరు రెగ్యులర్ కాలేదు. సమాన పనికి %-% సమాన వేతనం, సమాన సౌకర్యాలు అమలు చేయలేదు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, పథకాలు, యూనివర్సిటీలు, టిటిడి వంటి ధార్మిక సంస్థలు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పని చేయించుకొంటున్న ప్రభుత్వాలు, వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలను చెల్లించకుండా అమానుషంగా వ్యవహరిస్తున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే సౌకర్యాలనూ ఈ ఉద్యోగులకు అమలు చెయ్యకుండా ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే నేడు చట్టం ముందు దోషిగా నిలిచింది. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ వంటి సౌకర్యాలను అమలు చేయడంలేదు. ఎన్నికల ముందు హామీలివ్వడం అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకపోవడం పరిపాటిగా మారింది. గత ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కాస్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న దాదాపు లక్ష మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఆప్కాస్‌ను రద్దు చేసి తిరిగి ప్రైవేట్ ఏజెన్సీల వ్యవస్థను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం సరైనది కాదు. ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించడంతో టిడిపి కూటమి ప్రభుత్వం దీనిపై అధ్యయనానికి కమిటీ వేసింది.

సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ 213 ఆఫ్ 2013లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న వివిధ తాత్కాలిక క్యాడర్ల ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల కనీస బేసిక్ (మినిమం టైం స్కేల్)ను అమలు చెయ్యాలని తీర్పునిచ్చింది. కాంట్రాక్ట్ లేబర్ (ఎబాలిషన్ అండ్



రెగ్యులేషన్) చట్టం 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలు చెయ్యాలి. కాని వీటన్నింటినీ ప్రభుత్వాలు అమలు చెయ్యకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వివక్ష చూపుతున్నది. తక్కువ వేతనాలతో పని చేయించుకుంటూ దోపిడీ చేస్తున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ, వెలుగు, 108, 104, ఆరోగ్యమిత్ర, కస్తూరిబా, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆయుష్, ఎ.పి సాక్స్ తదితర ప్రభుత్వ పథకాల్లోని కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్‌కు, మున్సిపల్, పంచాయితీ, విద్యుత్తు, ఆర్టీసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీల్లో కనీసం మినిమం టైం స్కేల్‌ను అమలు చెయ్యడం లేదు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుండి (2008) వీరందరికీ మినిమం టైం స్కేల్ అమలయ్యేది. కాని గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లోని డైరెక్ట్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే టైం స్కేల్‌ను పరిమితం చేసింది. దీనివలన ప్రభుత్వ శాఖల్లోని ఔట్‌సోర్సింగ్ మరియు పై పథకాలు, సంస్థల్లోని 2.5 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర క్యాడర్ల ఉద్యోగులకు అన్యాయం చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా మినిమం టైం స్కేల్‌ను పునరుద్ధరిస్తుందని ఈ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్న ఔట్‌సోర్సింగ్ తదితర పై కేటగిరీల ఉద్యోగులకు గత, ప్రస్తుత పాలకులు కనీసం సంక్షేమ పథకాలనూ అమలు చేయడం లేదు. తెలుగుదేశ కూటమి ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మానిఫెస్టోలో ప్రకటించినా నేటికీ ఆ హామీ అమలుకు నోచుకోలేదు.

అనేక సంవత్సరాలుగా పనిచేయించుకుంటున్న పై ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యడం లేదు. గత ప్రభుత్వం 2014కు ముందు నుండీ పనిచేస్తున్న 10,177 మంది ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని జీఓ లు ఇచ్చినా, వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన సంక్షేమంలోని 4 వేల మంది ఉద్యోగులను మాత్రమే రెగ్యులర్ చేసింది. విద్యాశాఖ, పాలిటెక్నిక్ లలోని కాంట్రాక్ట్ లెక్చరర్లు, ఇతర శాఖల్లోని దాదాపు 6 వేల మందిని రెగ్యులర్ చెయ్యలేదు. అధికారులు ఎప్పటికప్పుడు సక్రమంగా వీరికి రెన్యువల్ ఉత్తర్వులు జారీ చేయకుండా కొనసాగించడం తదితర కుంటి సాకులతో వీరిని రెగ్యులర్ చెయ్యలేదు. అధికారుల తప్పిదాలకు కాంట్రాక్ట్ లెక్చరర్లను బలి చెయ్యడం సమంజసం కాదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయినా వీరి రెగ్యులరైజేషన్‌లో ఒక్క అడుగూ ముందుకు వేయలేదు.

1994కు ముందు నుండీ అంటే 30 సంవత్సరాల నుండీ పనిచేస్తున్న కంటింజెంట్, పార్ట్‌టైం, దినసరి, కన్సాలిడేటెడ్ తదితర ఉద్యోగులనూ రెగ్యులర్ చెయ్యలేదు. వీరు చనిపోతున్నా, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నా ఈ పాలకులు పట్టించుకోవడం లేదు. దాదాపు 2 దశాబ్దాలుగా సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ మిషన్ తదితర పై ప్రభుత్వ పథకాలు, సంస్థల్లో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చెయ్యడం లేదు. కేంద్ర గైడ్‌లైన్స్ ప్రకారం హెచ్.ఆర్ పాలసీ అమలు చెయ్యాల్సి ఉన్నా నేటికీ రెండు పథకాల్లో మినహా మిగిలిన పథకాల్లో హెచ్‌ఆర్ పాలసీని రూపొందించలేదు. వీరందర్నీ ఇతర రాష్ట్రాల్లో వలె రెగ్యులర్ చెయ్యాలి. ఇన్నేళ్లు వీరంతా ప్రజల కోసం పని చెయ్యడానికి అర్హులైనప్పుడు రెగ్యులరైజేషన్‌కు ఎందుకు అర్హులు కారు?ఉద్యోగులంతా ఐక్యమై, ఐక్య పోరాటాలు సన్నద్ధమైతేనే పై సమస్యలు పరిష్కారమవుతాయని గ్రహించాలి. అలాంటి ఐక్య పోరాటాలకు సన్నద్ధమవ్వాలి. సమస్యల పరిష్కారానికి జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి.



అమెరికా,డెట్రాయిట్ సిటీ లో జరుగుతున్న "తాన సభలో" ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు

# మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్, జూలై 5 (ఉదయం న్యూస్)

జంగారెడ్డిగూడెం మండలం,గురవాయిగూడెం గ్రామములో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయమువద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేకసేవ సందర్భముగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పంచామృతఅభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈరోజు జంగారెడ్డిగూడెంనకు చెందిన కుక్కల ధర్మరాజు గారు 946 గ్రాముల వెండి శఠారిని కానుకగా అందజేశారు. వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 1,04,950/-లు సమకూరినది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

# అమరవీరుల త్యాగానికి ప్రతీక మొహరం పండుగ ..సయ్యద్ హుస్సేన్ భాష ఖాద్రి

మా ప్రతినిధి పాణ్యం



అమరవీరుల త్యాగానికి ప్రతీకగా ప్రజలందరూ మొహరం పండుగను జరుపుకుంటారని అల్వార్ స్వామి చావిడి నిర్వాకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రీ,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి అన్నారు.మండల కేంద్రం మెయిన్ బజార్లో గల అల్వార్ స్వామి చావిడి వద్ద మొహరం పండుగ పెద్ద సరిగెత్తు సందర్భంగా చావిడి నిర్వాహకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రి,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పెద్ద సరిగెత్తు వేడుకలు నిర్వహిస్తున్నారు.కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అల్వార్ స్వామికి పతేహాలు నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వచ్చిన భక్తాదులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.కావున ప్రజలందరూ ఐక్యమత్యంగా శాంతియుతంగా పెద్ద సరిగెత్తు వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో బాల వీరయ్య,భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమిలో భాగంగా జిల్లాలో బిజెపి పార్టీకి రావలసినవన్నీ పదవులు ఇవ్వాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి కలిసిన రామకృష్ణ


కౌతాళం ఉదయం న్యూస్



::బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ శనివారం టిడిపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి ఎమ్మిగనూరు లోని ఆయన నివాసంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కలిసి కర్నూలు జిల్లాలోని పాణ్యం మరియు కర్నూల్,కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని,మంత్రాలయం,ఆలూరు,పత్తికొండ 8 నియోజకవర్గాలకు సంబంధించిన కో-ఆపరేటివ్ సొసైటీ ల చైర్మన్స్ ను మరియు మెంబర్స్ ను మరియు దేవాలయ ఎండోమెంట్ చైర్మన్స్ మరియు మెంబర్స్ ను డీలర్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్,వెలుగు బుక్ కీపర్స్,స్కూల్స్ లో మధ్యాహ్నం భోజనం వంట వండుటకు ఇవన్నీ కూడా జిల్లా మొత్తం మీద కేటాయించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి లెటర్ ప్యాడ్ ద్వారా విషయం తెలపడం జరిగింది.ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తూ మీరు ఇచ్చిన ఈ లెటర్ ప్యాడ్స్ ను స్టేట్ పార్టీకి పంపిస్తానని మీకు రావాల్సినవన్నీ త్వరలోనే అమలు చేస్తామని తెలపడం జరిగింది.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

నందవరం తొలి అడుగు ఇంటింటా ప్రచారం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి
- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయి మాధవరావు





నందవరం(ఉదయంన్యూస్)

సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కగా అమలు చేస్తామని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో భాగంగా నందవరం మండలం లో శనివారం రోజున పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ జయనేశ్వర రెడ్డి పాల్గొన్నారు. గత ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నంగా చేశారన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ దేశాయ్ మాధవరావు మాట్లాడుతూ ఇంటింటా ప్రచారంలో సంక్షేమ పథకాలు ప్రజలకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని దేశాయ్ మాధవరావు అన్నారు. ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించి ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని మాజీ జెడ్పిటిసి పుష్పవతమ్మ అన్నారు. ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలు కాలనీలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే బీవీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాశీంవలి, చిన్న రాముడు, లచ్చప్ప, మండల కన్వీనర్ జనసేన ఎల్లప్ప, ఎమ్మార్వో ఎంపీడీవో ఏపీఎం పోలీస్ సిబ్బంది దేశ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం


## జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి లను కలసిన వైసిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




వైయస్సార్సీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి మోహన్ రెడ్డి ను,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి లను వైఎస్ఆర్సిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీపీ రామాంజనేయులు యాదవ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో వారిని సత్కరించారు. ఇటీవల మాజీ ఎంపీపీ రామాంజనేయులు యాదవ్ కు వైఎస్ఆర్సిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యక్షులు పదవి రావడంతో రామాంజనేయులు యాదవ్ కు రావడంతో ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలపై వైఎస్ఆర్సిపి నాయకులతో,కార్యకర్తలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతానని తెలిపారు.గత ఎన్నికలలో కూటమి పార్టీ కేంద్రంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రూ 20 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చారన్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయంతో కలుపుకొని రూ 20 వేలు రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొనడం సరికాదన్నారు. గత సంవత్సరం మంజూరైన పంటల బీమాను రైతులు ఖాతాలకి జమ చేయాలని,అలాగే గత సంవత్సరం కూడా ప్రతి రైతుకు 20 వేలు ఆర్థిక సహాయం అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుల ఫణి భూషణ్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,సోల రంగన్న,పకీరప్ప,అమీనాబాద్ హనుమేష్ యాదవ్,జొన్నగిరి ఓబులేష్, దాసరి నారాయణ,ఎంబాయి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ వికాసం అనేది జిల్లాలు, రాష్ట్రాల వికాసం

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి జిల్లా భారత దేశ వికాసం అనేది జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుందని నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి న్యూఢిల్లీ అరవింద్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రజలకు తాగు, సాగు నీరు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అందుతుంది, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా వున్నాయి అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యూఢిల్లీ నుండి కేంద్ర కమిటీ శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా కమిటీ బృందాలను ఏర్పాటు చేసి దేశంలోని ఆయా రాష్ట్రాల్లో పర్యటించి జల్ జీవన్ మిషన్ అభియాన్ ఏ విధంగా అమలవుతుంది అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక నివేదికను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాలలో 28వ బృందం శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది.

ఈ బృందానికి నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ నాయకత్వం వహించగా డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ వాటర్ కమిషన్ అరుణ్ కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి. యాదయ్య సహాయకులుగా ఉన్నారు.

కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ లో స్వాగతం పలికారు. అనంతరం సమావేశ



మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగు నీరు విధానం, అవాంతరాలను అధిగమించేందుకు చేపట్టిన చర్యల పై ప్రొజెక్టర్ ద్వారా, నివేదిక రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2047 లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో వికసిత దేశంగా చూసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయి అనే విషయాలను తెలుసుకొని నివేదిక ఇచ్చేందుకు వనపర్తి జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు పర్యటించనున్నట్లు తెలిపారు.

వనపర్తి జిల్లాలోని అచ్యుతాపూర్, ఖాసిం నగర్, కానాయపల్లి మంచినీటి శుద్ధి కేంద్రం, రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 2 వ కెనాల్ ను సందర్శించి జిల్లా ప్రజలకు తాగు నీరు ఎలా ఇస్తున్నారు, నాణ్యత ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, సమస్యలు వస్తే ఏ విధంగా అధిగమిస్తున్నారు అనే విషయాలను తెలుసుకోడానికి రావడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఇంటింటికి శుద్ధమైన తాగు నీరు ఇవ్వడం జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడుసార్లు శుభ్రం చేసేవిధంగా అక్కడే రిజిస్టరు పెట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి అత్యధికంగా సాగు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల చెరువులు కుంటలు నింపుకోవడమే కాకుండా పై నుంచి వచ్చే నదీ ప్రవాహం వల్ల రిజర్వాయర్లు, చెరువులు నింపుకోవడం జరుగుతోందన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు వాటర్ కన్సర్వేషన్, వాటర్ షెడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేసవి కాలంలో కొంత నీటి సమస్య ఏర్పడితే పరిష్కరించేందుకు బోరు బావులు సిద్ధంగా ఉంటాయని వివరించారు.

## ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల బస్సుల తనిఖీకి PSA,SSA,DSF విద్యార్థి సంఘాల డిమాండ్ : MVI కి ఫిర్యాదు

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

శనివారం:-ఆదోని డివిజన్ పరిధిలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నాయని ఆరోపిస్తూ, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (%PSA%) రాష్ట్ర అధ్యక్షులు : పాగంటి.రాజు, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ (%SSA%) రాష్ట్ర అధ్యక్షులు : శివప్రసాద్ గౌడ్ , మరియు డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (%DSF%) జిల్లా కార్యదర్శి : ఉదయ్ సంయుక్తంగా ఈరోజు %RTO% కార్యాలయంలో ప్రాంతీయ రవాణా అధికారి (%MVI%) శిశిర దీప్తి గారికి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో వ్యవహరిస్తూ విద్యార్థుల భద్రతను విస్మరిస్తున్నాయని తీవ్రంగా ధ్వజమెత్తారు. "పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సులకు సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవని, పాతబడిన వాహనాలను మరమ్మతులు లేకుండానే నడుపుతున్నారని, టైర్లు అరిగిపోయి, బ్రేకులు సరిగా పనిచేయని స్థితిలో ఉన్నాయని" వారు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థి సంఘాలుగా వారు డిమాండ్ చేస్తూ అనేక బస్సులు రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా, పాతబడి, సాంకేతిక లోపాలతో నడుస్తున్నాయి అలాగే డ్రైవర్లు నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు, కిటికీలకు సరైన గ్రిల్స్ లేకపోవడం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు



మూసివేయబడి ఉండటం, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్సా పెట్టెలు లేకపోవడం వంటి తీవ్రమైన లోపాలను బస్సులు తిరుగుతున్నాయన్నారు, కొందరు డ్రైవర్లకు సరైన శిక్షణ, అనుభవం లేదని, అలాగే పిల్లలను పర్యవేక్షించడానికి ప్రతి బస్సులో ఉండాల్సిన అటెండర్లు లేరని ఆరోపించారు అలాగే సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం సర్వసాధారణంగా మారిందని, ఇది ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.

విద్యార్థి సంఘాల నాయకులు %MVI% గారిని ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే ఒక ప్రత్యేక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసి, ఆదోని డివిజన్‌లోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటిని సీజ్ చేయాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, రవాణా శాఖ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి :

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి:- కే. సుదర్శన్ బాబుశిరివెళ్ళశనివారం నాడు సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కె. సుదర్శన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు టీకా వేయడం ద్వారా వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. టీకాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని, పిల్లలకు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వము సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపారు. టీకాలు వేయించుకోవడం సురక్షితము మరియు ప్రభావంతమైందని తెలిపారు. వేలకు వేలు అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టుకోవలసిన అవసరం లేదని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో బుధవారం శనివారంనిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని గర్భవతులు చిన్నపిల్లలు తప్పనిసరిగా వినియోగించుకున్నట్లు చూడాలని సి.హెచ్.ఓ. రామ్మోహన్ రెడ్డికి సూచించారు. నూరు శాతము పిల్లలు టీకాలు వేయించుకునేట్లు నవజాత శిశువు రోగాల బారిన పడకుండాఉండాలంటే టీకాల తప్పనిసరి అని తెలిపారు. సెషన్ ముందు రోజు లబ్ధిదారుల లిస్టు తయారు చేసుకుని ముందు రోజే తల్లులకు తెలియజేయాలని, సూచించారు. నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాలు తప్పనిసరి అని బీసీజీ నుండి టీడీ వరకు అన్ని రకాల టీకాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాల్యంలో వేసిన టీకాల కారణంగానే మశూచి పోలియో వ్యాధుల నుండి మానవాళి విముక్తి అయిందని దేశవ్యాప్తంగా బాలలకు టీకాలు వేయడం ద్వారా 15 కోట్లకు పైగా చిన్నారుల మరణాలను నివారించడం సాధ్యమైంది అని తెలిపారు. చివరిగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పిల్లల సమగ్ర భవిష్యత్తు కోసం టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ 100 శాతము టీకాలు అందేటట్లు బుధ శనివారాల్లో సెషన్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జగదీష్ మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారి హరి ప్రియ మృతికి కారణమైన శ్రీ కీర్తన స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి,శ్రీ కీర్తన స్కూల్ నీ సీజ్ చేయాలిలి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




చిన్నారి హరి ప్రియ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలిఆళ్లగడ్డ %MEO% ఆఫీసును ముట్టడించిన విద్యార్థి,యువజన,ప్రజా సంఘాలు

స్థానిక ఆళ్లగడ్డ పట్టణంలో నిన్న శ్రీ కీర్తన స్కూల్ బస్ కింద పడి మృతి చెందిన హరి ప్రియ మృతికి పూర్తి స్థాయిలో డ్రైవర్ యొక్క నిర్లక్షం మరియు ఆ స్కూల్ యాజామాన్యం మే కారణమని ,రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందేల ఓబులేసు రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్,డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, %AISA% జిల్లా కార్యదర్శి నాగార్జున గిరిజన విద్యార్థి సంఘం రాయలసీమ జోనల్ ఇన్చార్జి ముడవత్ రవీంద్ర నాయక్,%TRSF% రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజు %PSYF% రాష్ట్ర కార్యదర్శి,కత్తి ఓబులేసు,%AIFDS% జిల్లా సెక్రెటరీ డక్కా కుమార్,%AVS% స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజులు మాట్లాడుతూ ...ఇటీవల విద్యా వ్యస్థలో విద్యా కేవలం కొనుగోలు వస్తువు అయ్యింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయివేట్ విద్యా సంస్థలు ఎలా తయారు అయ్యాయ్ అంటే డబ్బుకు మాత్రమె విలువ ఇస్తూ ఇవాళ విద్యార్థుల మాన ప్రాణాలు తీయడానికి తయారు అయ్యారని వారు అభిప్రాయపడ్డారు.ఆళ్లగడ్డ లో విద్యా వ్యాపారంగా మారడానికి %APSUMA% అనే సంఘం పేరుతో రాష్టంలో ఈ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కి గులాం కొడుతూ విచలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు,అలాగే యూనిఫామ్ లాంటి విద్యార్థులకు ప్రతిదీ కొనుగోలు కేంద్రంగా ప్రయివేట్ విద్యాసంస్థలు వ్యాపారాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అందులో భాగంగా ఆల్లగడ్డ మండల విధ్యాధికారిని పట్టణంలో ఏ ఒక్క ప్రయివేట్ స్కూల్ ని తనిఖీ చేయలేదని వారు అన్నారు. అందుకు గాను భవిష్యత్తు లో అల్లగడ్డ లోని అన్ని ప్రయివేట్ మరియు కార్పొరేట్ స్కూల్ లో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఫీజులు ప్రక్రియ మరియు %RTE% విద్యా హక్కు చట్టం పైన ఉద్యమాలు చెపట్టబోతున్నాం అని వారు అన్నారు.

## బద్వేల్ మండల జడ్పిటిసి సభ్యుడు ( వైకాపా ) చిన్న పోల్ రెడ్డి ఇల్లు సీజ్

**సీజ్ చేసిన బద్వేల్ ముసల్ కమిషనర్ నరసింహారెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





బద్వేల్ మండలం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి సభ్యుడు వంకెల చిన్న పోల్ రెడ్డి ఇంటిని మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు పట్టణంలోని విద్యానగర్లో పోలిరెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం ఇంటిని నిర్మించుకున్నాడు దీనికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవు నాలుగు సెంట్లు స్థలంలో 2 అంతస్తుల భవనాన్ని నిర్మించాడు వంక పోరంబోకు స్థలాన్ని పోలిరెడ్డి ఆక్రమించి భవనం

నిర్మించినట్లు తెలుగుదేశం నాయకుడు రవి చెబుతుండగా 2011లో 47 లక్షల రూపాయలకు డీకేటీ పట్ట స్థలాన్ని కొని భవన నిర్మాణం చేసినట్లు జడ్పిటిసి సభ్యుడు చిన్న పోలిరెడ్డి అతని సోదరి అంబవరం లక్ష్మీదేవి తెలిపారు మున్సిపాలిటీలో పన్ను కడుతున్నామని తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నట్టు వారు తెలిపారు ఇంట్లో ఉండగా తమను బయటికి పంపి అధికారులు ఎందుకు ఇలా చేశారు తమకు అర్థం కావడం లేదని లక్ష్మీదేవి తెలిపారు ఇంటి విషయంపై పలుమార్లు నోటిసులు ఇచ్చిన వారు నుంచి బదులు రాకపోవడంతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పోలీస్ భద్రతతో వెళ్లి సీజ్ చేశారు

## బాబు షూరిటీ...మోసం గ్యారంటీ...క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ...

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. పి రవీంద్ర నాథ్ రెడ్డి.**

**మైదుకూరు(బ్రహ్మంగారి మఠం)ఉదయం ప్రతినిధి**



మైదుకూరు నగరంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మరియు "రీ కాల్ చంద్రబాబు" మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంనకు వై.యస్.ఆర్.సిపి జిల్లా అధ్యక్షులుపోచంరెడ్డి.రవీంద్రనాథ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారుమాజీ ఎమ్మెల్యేవై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు,నియోజకవర్గ పరిశీలకులురాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ సలహాదారుసంబటూరు ప్రసాద్ రెడ్డి గారు హాజరయ్యారు.ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులుకు,కార్యకర్తలకు, అభిమానులకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రజల్లో చైతన్యం పరచాలని మరియు ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎంత మేర నెరవేర్చారు ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమవుతున్న ఏ ఒక్క పథకం అమలు చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన సానుభూతి పరుల పైన అక్రమ కేసులు అమలు చేయడంలో ముందుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ ఎంపీపీ లు ,జడ్పీటీసీలు,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,కౌన్సిలర్ ల పార్టీ అధ్యక్షులు వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు , ఇంచార్జిలు, కో ఆప్షన్ మెంబర్లు, వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైగ్రేన్, జ్వరం తగ్గుతుంది..





ఆయుర్వదంలో ఎన్నో గొప్ప మూలికలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాంటి కొన్ని మూలికలతో టీ చేసుకుని తాగడం మంచిదని ఆయుర్వేద నిపుణుడు దీక్షా భావ్‌సర్ చెబుతున్నారు. ఆయన చెబుతున్న టీ ఏంటి. ఎలా తయారు చేయాలి. దీనిని తాగితే వచ్చే లాభాలు ఏంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. ట్యాబ్లెట్స్ బదులు కషాయం.. జ్వరం, తలనొప్పిగా ఉన్నప్పుడు చాలా మంది ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. కానీ, వీటి బదులు కషాయాలు వాడితే చాలా మంచిది. అలాంటి ఓ బెస్ట్ కషాయం గురించి ఇప్పుడు చూద్దాం. ఈ కషాయ తయారీకి ఏయే పదార్థాలు కావాలి, దీనిని ఎలా తయారు చేయాలో చూద్దాం.



గులాబీ రేకులు.. గులాబీ రేకులని చాలా మంది ఇష్టపడతారు. వీటిని వాసన చాలా బావుంటుంది. ఇవి జ్వరాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. మీ శరీర టెంపరేచర్‌ని తగ్గించడంలో గులాబీరేకులు ముందుంటాయి. ఇది ఫ్లూ టైమ్‌లో హ్యాపీ హార్మోన్స్‌ని విడదల చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అదనపు కార్టిసోల్‌ని తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ వైరల్ లక్షణాలు జలుబు, ఫ్లూ సీజన్‌లో వాడడం చాలా మంచిది. దీని వల్ల మంచి నిద్ర మీ సొంతమవుతుంది. థైరాయిడ్, ఒత్తిడి, నిద్రలేమి, వాపు, మొటిమలని దూరం చేస్తుంది.

కరివేపాకు.. వంటల్లో కరివేపాకుని ఎక్కువగా వాడతాం. ఇది ఔషధ గుణాలను కలిగి ఎన్నో సమస్యలని దూరం చేస్తుంది. ఇది జ్వరం, అతిసారం, విరోచనాలు, వికారం, వాంతులు, రక్తహీనత, మధుమేహం, హార్మోన్ల బ్యాలెన్స్ సరిచేస్తుంది.

ధనియాలు.. ధనియాల నీటిని తాగడం వల్ల వైరల్ ఫీవర్ లక్షణాల నుండి రిలాక్స్ అవ్వొచ్చు. ఇమ్యూనిటీని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల మీ టెంపరేచర్‌ని తగ్గిస్తుంది. జీవక్రియని పెంచుతుంది. తలనొప్పి, వాపుని తగ్గిస్తుంది.




# యాంటీబయాటిక్ వాడుతున్నారా..?






బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వైద్యులు యాంటీబయాటిక్స్‌ను ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. యాంటీబయాటిక్ మెడిసిన్స్ బ్యాక్టీరియాన్ని నాశనం చేయడానికీ, వాటి పెరుగుదలను ఆపడానికి సహాయపడతాయి. గొంతు ఇన్ఫెక్షన్స్, యూటీఐ, న్యుమోనియా వంటి అనారోగ్యాలతో పోరాడటానికి యాంటీబయాటిక్స్ సహాయపడతాయి. అయితే యాంటీబయాటిక్స్ వాడితే అతిసారం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు ఎదురవుతాయి. యాంటీబయాటిక్స్ వాడేప్పుడూ ఈ సమస్యలను నివారించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. యాంటీబయాటిక్ మెడిసిన్ తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకోవాలో డాక్టర్ వరలక్ష్మి తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో వివరించారు. అనారోగ్య సమయంలో జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉంటుంది. ఆహారం జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాగా ఉడికించిన ఆహారం తీసుకోండి. అలాగే, ఆహారం వేడిగా తీసుకుంటే.. త్వరగా జీర్ణ అవుతుందని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. యాంటీబయాటిక్స్ వాడుతున్నప్పుడు.. కిచిడీ వంటి సాదా ఆహారం తీసుకుంటే మంచి.

మజ్జిగా తాగండి.. భోజనం చేసిన తర్వాత మజ్జిగ తాగితే జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. ఇది మీ ప్రేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది, మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులలో మంచి బ్యాక్టీరియా అభివృద్ధికి సహాయపడతాయి.మజ్జిగలో 1 చిటికెడు ఉప్పు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, చిటికెడు గరంమసాలా వేసుకుని తాగండి. ఇలా చేస్తే.. యాంటీబయాటిక్స్ కడుపుపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపవు.

ఆకలి వేసినప్పుడే తినండి.. యాంటీబయాటిక్స్ మీ ఆకలిని తగ్గిస్తాయి. కాబట్టి, మీకు ఆకలిగా అనిపించినప్పుడే తినండి. ఆకలి పెరగాలంటే గోరువెచ్చని నీరు తాగి నెమ్మదిగా నడవాలి. ఇది మీ ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

సూప్ తాగండి.. సూప్‌లు మృదువుగా ఉంటాయి, దీంతో త్వరగా జీర్ణం అవుతాయి. శరీరం వాటిని సులభంగా గ్రహిస్తుంది. మీరు కూరగాయల సూప్, బియ్యం గంజి, పెసర పప్పు సూప్ వంటివి చేసుకుని తినండి. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వికారం కూడా తగ్గుతుంది. ఆరోగ్యం బాలేనప్పుడు.. హైడ్రేట్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఇది మీ శరీరం ఇన్‌ఫెక్షన్‌తో పోరాడటానికి, మీ మందులు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే యాంటీబయాటిక్స్ జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం చూపకుండా రక్షిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు 8 గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి.



# ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయ్..!

చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉండ దు. అయితే, చాలామంది అమ్మాయిలు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బందిపడూ తూ ఉంటారు. సెబమ్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, జన్యుపరమైన కారణాలు, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల చర్మం ఉపరితలంపై ఓపెనింగ్స్ పెద్దవి కావచ్చు. ఓపెన్ పోర్స్ కారణంగా మొటిమలు, వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్, బ్రేక్‌అవుట్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఓపెన్ పోర్స్‌ను పూర్తిగా తగ్గించలేనప్పటికీ.. వీటిని కవర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ హోంరెమిడీస్ సహాయపడతాయి.



ముల్తానీ మట్టి.. ముల్తానీ మట్టి ఓపెన్ పోర్స్‌ను కవర్ చేయడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చికాకు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యల నుంచీ ఉపశమనం అందిస్తుంది. ఇందులోని సహజ శీతలీకరణ గుణాలు చర్మాన్ని శాంతపరు స్తాయి, చర్మంలోని అధిక నూనెను గ్రహిస్తుంది, పేరుకున్న మలినాలను తొలగిస్తుంది. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ముల్తానీ పట్టిలో రోజ్ వాటర్ కలిపి మృదువైన పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోండి. రోజ్ వాటర్ అందుబాటులో లేకుంటే, పెరుగు, టమాటా రసం కూడా ఉపయోగించవచ్చు. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయి.

శనగపిండి.. శెనగ పిండి దశాబ్దాలుగా దాని సౌందర్య ప్రయోజ నాలకు ప్రసిద్ధి చెందింది. ఇది అద్భుతమైన ఎక్స్‌ఫోలియంట్, క్లెన్సర్‌గా పని చేస్తుంది. చర్మం నుంచి అదనపు నూనెను



సమర్థవంతంగా తొలగిస్తుంది. శనగపిండిలో పెరుగు, ఆలివ్ నూనెతో మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి, వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. ఫేస్ ప్యాక్‌ని తీసివేసిన తర్వాత మీ ముఖంపై కొన్ని ఐస్ క్యూబ్‌లను సున్నితంగా రుద్దండి.

ఐస్ క్యూబ్స్.. ఓపెన్ పోర్స్ తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. శుభ్రమైన క్లాత్ తీసుకుని దానిలో ఐస్ క్యూబ్ వేసి చుట్టండి. వీటితో 15-30 సెకన్ల పాటు సున్నితంగా రుద్దండి. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను సంకోచించడానికి హాయపడతాయి, చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. తద్వారా మీ రంధ్రాలు చిన్నవిగా కనిపిస్తాయి. ఇది చర్మానికి రిఫ్రెష్, టోనింగ్ ప్రభావాన్ని అందిస్తుంది. ఓట్స్ చర్మపు చికాకు, దురదను తగ్గిస్తుంది. ఇవి ఓపెన్ పోర్స్‌ను తగ్గించడానికి సహాయపడ తాయి. ఓట్స్‌ను మెత్తగా పొడి చేసి, దానిలో నీళ్లు, తేనె వేసి పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. అరగంట తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

# ఒత్తిడి తగ్గుతుంది... ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

మూన్ మిల్క్ పేరు మీరు ఎప్పుడైనా విన్నారా..? మూన్ మిల్క్ అంటే లేటెస్ట్ ట్రెండ్ అనుకుంటారేమో.. కానీ ఇది పురాతనమైన ఆయుర్వేద పానీయం. మూన్ మిల్క్ వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. అసలు మూన్ మిల్క్ అంటే ఏమిటి? దీన్ని ఎలా తయారు చేస్తారు, దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

మూన్ మిల్క్ అంటే.. మూన్ మిల్క్‌ను ప్రత్యేకంగా ఆవు పాలతో తయారు చేస్తారు. మీకు కావాలంటే.. బాదం, సోయా, ఓట్స్ పాలతోనూ తయారు చేసుకోవచ్చు. ఈ పాలలో దాల్చినచెక్క, ఏలకులు, పసుపు వంటి ఔషధ గుణాలు మెండుగా ఉండే ఆయుర్వేద మూలికలు ఉంటాయి. పసుపు, మూన్ మిల్క్‌కు అందమైన బంగారు రంగును ఇస్తుంది. అలాగే దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్ గుణాలు.. ఈ పాల సుగుణాలను మరింత పెంచుతాయి.

నిద్ర మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్.. నిద్రను ప్రోత్సహిస్తుంది,







ప్రశాంతమైన నిద్రను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలలో అమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరోటోనిన్, మూడ్-స్టెబిలైజింగ్ హార్మోన్, ఇది నిద్రకు కారణమైన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే.. రాత్రి నిద్రపోయే ముందు ఈ పాలు తాగితే మేలు జరుగుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది.. మూన్ మిల్క్‌లో ప్రసిద్ధ ఆయుర్వేద మూలికైన ఆశ్వగంధ ఉంటుంది. ఇది శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి, తద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మీకు స్ట్రెస్ ఎక్కువైతే.. మూన్ మిల్క్ ఎంతో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్‌లో అల్లం, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వర్షాకాలం ఈ డ్రింక్ తాగితే.. మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవచ్చు.



# పార్టనర్‌పై కోపం రావడానికి ఇవే కారణాలు..




భార్యాభర్తల మధ్య గొడవలు, కోపాలు కామన్ దీనికి చాలా కారణాలు ఉంటాయి. అయితే, రెగ్యులర్‌గా కోపం రావడానికి ముఖ్య కారణాలు ఉంటాయి. వాటి వల్లే ఒకరిపై ఒకరు కోప్పడి వాదించుకుని దూరమవుతారు. అలాంటి సమస్యల్ని ముందుగానే గుర్తించి సరిదిద్దుకోవడం చాలా అవసరం.

ఎక్స్‌పెక్టేషన్స్.. మీ పార్టనర్ మీరు ఊహించినదాని కంటే తక్కువగా ఏమైనా చేస్తే వారిపై కోపం వస్తుంది. ముందు నుంచి అనుకున్నంతగా వారి అంచనాలను అందుకోకపోతే ఆ బాధతో మీపై కోపమొస్తుంది. అందుకే వారు మీ గురించి ఏమనుకుంటున్నారు. ఏం చేస్తే వారికి నచ్చుతుందో కనుక్కుని ఆ పనులు చేయడం మంచిది.




పరిష్కారం కాని గొడవలు.. ఏవైనా గొడవలు జరిగినప్పుడు అవి పరిష్కారమవ్వకపోతే వాటి కారణంగా మనోవేదన, ఆవేదన వస్తుంది. ఇదే ఎక్కువగా ఆలోచించి కొత్త సమస్యలకి దారి తీసి కోపం పెరుగుతుంది. కాబట్టి, ఏ గొడవలు ఆ టైమ్‌కే సాల్వ్ చేసుకోవడం మంచిది. చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద సమస్యలకి దారి తీస్తాయని గుర్తుపెట్టుకోండి.

ఇంపార్టెన్స్ ఇవ్వకపోవడం.. అదే విధంగా మీరు మీ పార్టనర్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వకపోయినా వారికి మీపై కోపమొస్తుంది. దీని వల్ల ఒకరిపై ఒకరికి కోపమొస్తుంది. చిరాకు పెరుగుతుంది. మీ పార్టనర్ పక్కనే ఉన్నా కూడా వేరేవారిని పట్టించుకోవడం, వారిని చూడడం, ఇష్టపడడం, మాట్లాడడం వంటివి చేస్తే వీరికి చాలా కోపమొస్తుంది.



దూరంగా ఉన్నప్పుడు.. సాధారణంగా మానసికంగా, శారీరకంగా దూరం పెరిగినప్పుడు ఇద్దరి మధ్య చాలా దూరం పెరుగుతుంది. అదే విధంగా, ఒకరిపై ఒకరికి కోపం కూడా వస్తుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. అందుకే మీ పార్టనర్‌కి రెగ్యులర్‌గా టచ్‌లో ఉండడం, ఫ్రెండ్స్‌లా కలిసి పనులు చేసుకోవడం చేస్తుండండి. ఈ కథనాలు ఆ వ్యక్తులు పంచుకున్న అనుభవాలను మాత్రమే తెలియజేస్తుంది. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రక్తహీనతతో బాధపడుతున్నారా..



ఉదయం లేవగానే హెల్దీ ఫుడ్ తీసుకోవడం చాలా మంచిది. అందులో భాగంగానే డ్రై ఫ్రూట్స్ తినాలి. వీటిలో ముఖ్యంగా ఎండుద్రాక్షలో ఆరోగ్యానికి సంబంధించిన చాలా పోషకాలు ఉన్నాయి. వీటిని నిద్రలేవగానే ఖాళీ కడుపుతో తిని ఆ నీటిని తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష.. సాధారణంగా నానబెట్టిన ఎండుద్రాక్ష బాడీకి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు పోషకాలతో పాటు అనేక స్థాయిల్లో ఆరోగ్యాన్ని కాపాడే గుణాలు ఉన్నాయి. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

పొట్ట సమస్యలు దూరమవ్వడం.. మన రక్తంలో అసిడిటీ పెరగడం, శ్వాసకోశ వ్యవస్థలో అసిడిటీ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. కానీ, ఎండు ద్రాక్షని నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల బాడీకి పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా అందుతాయి. దీని వల్ల మన పొట్టలోని యాసిడ్స్ అదుపులో ఉండి కడుపుకి సంబంధించిన సమస్యలు దూరమవుతాయి.



టాక్సిన్స్.. బాడీలో టాక్సిన్స్ ఉండడం మంచిది కాదు. వీటిని లివర్ బయటకు పంపుతుంది. మారుతున్న జీవనశైలి, ఆహారం వల్ల కాలేయ పనితీరు ప్రభావితమవుతుంది. కాలేయం ఫెయిల్ అయితే కాలేయాన్ని తొలగిస్తారు. అలా కాకుండా ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు హెల్ప్ అవుతుంది. ఈ నీటిని తాగితే లివర్ డీటాక్సీఫై చేయడానికి హెల్ప్ అవుతుంది. ఎండుద్రాక్షను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే పరగడపున తీసుకుంటే బాడీ కూడా డీటాక్సీఫై అవుతుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన కాలేయంలో పిత్తాన్ని ఉత్పతి చేయడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణ సమస్యలు.. ఎండుద్రాక్షలో కరగని ఫైబర్, సహజ ద్రవాలు ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన నీటిని పరగడపున తాగితే మన జీర్ణక్రియ మెరుగవుతుంది. ప్రేగులు శుభ్రంగా మాతరతాయి. మలబద్ధకం దూరమవుతుంది. మన పొట్టని నేచురల్‌గానే క్లీన్ చేయడానికి ఈ వాటర్ బెస్ట్ రెమిడీ అని చెప్పొచ్చు. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేయడానికి ఈ నీరు హెల్ప్ చేస్తుంది



రక్తహీనత.. నానబెట్టిన కిస్‌మిస్ నీటిని తీసుకోవడం వల్ల మనకు ఐరన్, బి కాంప్లెక్స్ విటమిన్లకి గొప్ప మూలం. ఇవి మన బాడీలో ఎర్రరక్తకణాల సంఖ్యని పెంచుతాయి. మనం తినే ఆహారంలోని ఐరన్‌ని గ్రహించేందుకు ఇవి సాయపడతాయి.



# గ్రామీణ నేపథ్యంలో సాగే ఉప్పు కప్పురంబు

ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు ఓటీటీలకు ఒకే చెబుతుంది నటి కీర్తి సురేష్. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్ చేస్తున్న ఈ అమ్మడు మరోవైపు ఉప్పు కప్పురంబు అంటూ ఒక ఓటీటీ సినిమా చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ చిత్రం నేరుగా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ చిత్రానికి ఐవీ శశి దర్శకత్వం వహించాడు. నటుడు సుహాస్ కీలక పాత్రలో నటించాడు. సినిమా కథ మొత్తం చిట్టి జయపురం అనే ఊరి చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి మరణంతో చిట్టి జయపురం ఊరి పెద్దగా బాధ్యతలు తీసుకుంటుంది అపూర్వ (కీర్తి సురేశ్). అయితే అపూర్వకి ఇది సంతోషం ఇచ్చేలోపే ఊరికి విచిత్రమైన సమస్య వస్తుంది. ఊరిలో శ్మశానం కొరత ఎదురవుతుంది. ఆ ఊరిలో మొదటగా చనిపోయిన నలుగురికి మాత్రమే శ్మశానంలో చోటు ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని ఊరి పెద్ద అయిన అపూర్వ ముందుకు తీసుకువెళతాడు కాటికాపరి చిన్న (సుహస్). ఈ విషయం తెలిసిన అపూర్వ ఊరి కోసం ఏం చేసింది. అపూర్వకి కాటికాపరి చిన్న ఎలా సహాయపడ్డాడు. శ్మశానం సమస్య ల్లో ఎలాంటి చిచ్చు పెట్టిందనేది ఈ సినిమా కథ. యువ దర్శకులు ఈ మధ్య కొత్త కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే.




తాజాగా ఇలాంటి మరో కొత్త కథనే ఈ చిత్రం. చనిపోయిన తర్వాత శ్మశానం కొరత అనే సామాజిక సమస్యను వినోదంతో మేళవించి తెరకెక్కించే ప్రయత్నంలో దర్శకుడు ఐవీ శశి కొంతవరకు సఫలమయ్యారు. కీర్తి విషయానికి వస్తే.. ఇప్పటివరకు గ్లామర్, డీ-గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్న ఈ భామ చాలా రోజుల తర్వాత ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అపూర్వ అనే గ్రామ పెద్దగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమెకు శ్మశానం సమస్య ఎదురవ్వడం. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించా మని అనుకునేలోపు నలుగురు చనిపోవడంతో అది మరింత తీవ్రమవ్వడం ఆసక్తికరంగా సాగుతుంది. అలాగే ఈ సినిమాలో దర్శకుడు శ్మశానం చుట్టూ ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను చూపించారు.

కీర్తి సురేష్ గ్రామ పెద్దగా బాగా నటించినప్పటికీ, ఆమె పాత్రలో కొన్ని తికమక పెట్టే సన్నివేశాలున్నాయి. ఒక సీన్‌లో అమాయకంగా కనిపించిన కీర్తి, మరో సీన్‌లో చాలా తెలివైన అమ్మాయిగా వ్యవహరించడం లాజికల్‌గా అనిపించదు. కొన్ని సీన్లలో ఆమె అతిగా స్పందించినట్లు కూడా అనిపిస్తుంది. అయితే కీర్తి నటన మాత్రం చాలా బాగుంది. సుహాస్ పాత్ర చాలా స్థిరంగా, ఎక్కడా తడబాటు లేకుండా ఉంటుంది. సినిమా మొత్తం ఎక్కువగా సుహాస్, కీర్తిల మధ్యే సాగుతుంది. కథలో అక్కడక్కడా చిన్న లోటుపాట్లు ఉన్నప్పటికీ,

# అనుష్క ఘాటీ మూవీ విడుదలకు సమస్యలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను నిర్మాతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనుష్క అభిమానులు 'ఘాటీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, సినిమా విడుదల ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి.


# భారీ స్థాయిలో విడుదలకు వార్-2 సిద్ధం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ ముల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడుర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బ్జడెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్




కానుంది. అయితే ఈ సినిమా రిలీజ్ కు భారీ ఏర్పాట్లు చేస్తుంది యష్ రాజ్ ఫిల్మ్స్. ఇండియన్ సినిమా హిస్టరీలోనే జరగనటువంటి రీతిలో రిలీజ్ కు ఎ÷-లాన్ చేస్తున్నారట. వినిపిస్తున్న సమాచారం ప్రకారం వార్2 ను ఇండియా వైడ్ గా సుమారు 9,000 స్ర్కీన్స్ లో రిలీజ్ చేసేలా ఎ÷-లాన్ చేస్తున్నారట. అదే జరిగితే ఇది ఓ హిస్టరీ అనే చెప్పాలి. ఇప్పటి వరకు అత్యధిక స్ర్కీన్స్ లో రిలీజ్ అయిన ఇండియాన్ సినిమాల లిస్ట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన రోబో 2.క్ష మొత్తం 7,500 స్ర్కీన్స్ పేరిట ఉంది. ఇప్పుడు దాన్ని బీట్ చేయబోతుంది వార్ 2. ఇటు తెలుగు స్టేట్స్ లోను వార్ 2 రిలీజ్ కు భారీ ఏర్పాట్లు జారుతున్నాయి. ఈ సినిమా రైట్స్ ను సితార నాగవంశీ రూ. 90 కోట్లకు కొనుగోలు చేసారు. ఇంతటి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న వార్ 2 ఎంతటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# నితిన్ తమ్ముడు కథలో బలహీనతలు



కథాకథనంలో కానరాని సీక్వెన్స్ సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఏ చిత్రానికైనా కథాకథనం ముఖ్యం. చెప్పదల్చుకుంది సూటిగా చెప్పకుంటే ఎంత పెద్ద హీరో సినిమా అయినా జనం లేచిపోతారు. ఇప్పుడు దర్శకుడు కూడా కథనంలో పెద్దగా శ్రద్ధ పెట్టినట్లుగా లేదు. జై (నితిన్) విలువిద్యలో దేశం తరఫున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ)తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. తీరా అక్కడకు వెళ్లాక ఆమె తన కుటుంబంతో కలిసి అంబర గొడుగు అటవీ ప్రాంతంలో జరిగే అమ్మవారి జాతరకు వెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే ఆమె తన పేరును ఝాన్సీగా మార్చుకున్నట్టు తెలుసుకుంటాడు. దీంతో తన సోదరిని కలిసేందుకు జై కూడా అటవీ ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతాడు. మరోవైపు ఝాన్సీ, ఆమె కుటుంబాన్ని అజర్వాల్ (సౌరభ్ సచ్‌దేవా) ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీ, ఆమె కుటుంబం ఎలా బయట పడింది అనేది చిత్రకథ. అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. భోపాల్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో గతంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనల్ని గుర్తు చేస్తూ ఆసక్తికరంగానే దర్శకుడు సినిమాని మొదలుపెట్టాడు. ముఖ్యంగా విలన్ పరిచయ సన్నివేశాలు సినిమాలో మరింతగా లీనం చేస్తాయి. ఆ తర్వాత అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు దూరమైన తీరు, కుటుంబ నేపథ్యంలోని ఆ సన్నివేశాలు భావోద్వేగాలపై అంచనాల్ని పెంచుతాయి. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది. అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. తొలి అరగంట తర్వాత సినిమా పూర్తిగా యాక్షన్ అడ్వెంచర్‌గా మలుపు తీసుకుంటుంది. ఝాన్సీకి, ఆమె కుటుంబానికీ రక్షణగా ఉంటూ, వాళ్లని అంబర గొడుగుని దాటించే బాధ్యత హీరోది. 'ఖైదీ' సినిమాని గుర్తుచేసే సందర్భం అది. అలాంటప్పుడు యాక్షన్ డిజైన్ థ్రిల్లింగ్‌గా ఉండాలి. హీరో చేసే సాహసాలు కట్టిపడేయాలి. కానీ, ఈ సినిమాలో అలాంటిదేమీ జరగదు. హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి.

# హరిహర వీరమల్లు ట్రైలర్ అదుర్స్

## 24 గంటల్లో 48 మిలియన్ల వ్యూస్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ మూవీ జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ మూవీ ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే తెలుగు ట్రైలర్‌కు 48 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇది ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. అంతేకాదు, అన్ని భాషల్లో కలిపి ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ వచ్చాయని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గణాంకాల నేపథ్యంలో చిత్ర బృందం ఒక ఆసక్తికర కామెంట్ చేసింది. 'ఇది సాధారణ రికార్డ్ కాదు, భవిష్యత్తులో వచ్చే సినిమాలన్నింటికీ ఇది ఒక హెచ్చరిక. అంటూ రాసుకొచ్చారు. మరోవైపు ఇది పుష్ప2 రికార్డ్ కూడా బ్రేక్ చేసిందని అంటున్నారు. ఇప్పటి వరకు సౌత్ ఇండియాలో విడుదలైన 24 గంటలలో 44.67 మిలియన్ వ్యూస్ సాధించిన పుష్ప 2 సాధించింది. ఇప్పుడు దానిని హరిహర వీరమల్లు బ్రేక్ చేసింది. కేవలం 23 గంటల్లోనే 47 మిలియన్స్ వ్యూస్ సాధించి పుష్ప2 రికార్డ్ బ్రేక్ చేసిందని అంటున్నారు. ఈ రికార్డులతో పవన్ అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా,



బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 17వ శతాబ్దం ముస్లిం పాలన సమయంలో పవన్ కళ్యాణ్ ఓ వీరుడిగా, ప్రజా పరిరక్షణ కోసం పోరాడే పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ఆయన పాత్ర శౌర్యం, తెలివి, ధైర్యం మేళవింపుతో ఉంటుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది. మొదట దర్శకుడు క్రిష్ ఈ చిత్రాన్ని రూపొందించగా, మధ్యలో కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత మిగిలిన భాగాన్ని రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,